జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
గురువారం | 14 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6

# మాదక ద్రవ్యాల దురలవాటును అంతం చేయాలి

- సింగరేణి డైరెక్టర్ పిలుపు



**కొత్తగూడెం సింగరేణి), ఆగస్టు 13, ప్రజాజ్యోతి :** దేశ భవిష్యత్తైన యువతను నాశనం చేస్తున్న మాదకద్రవ్యాల దురలవాటును సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సింగరేణి భవన్ లో మంగళవారం నిర్వహించిన మాదకద్రవ్య వ్యతిరేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గంజాయి సహా మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా

మిగతా 2 లో...



# పదవికి మించి మనిషితనం..

## మనసు గెలుచుకున్న పరిపాలన

అధికారపు పీఠం నుంచి నేలమీదికి..

- గిరిజన విద్యార్థులతో కలిసి భోజనం
- పిల్లలతో మమకారపు సంభాషణ
- ఆకస్మిక తనిఖీలో అరుదైన ఘట్టం

వెల్లువిరిసిన జిల్లా కలెక్టర్ ఆత్మీయత

- ప్రజల అధికారిగా పేరుగాంచిన జితేష్ వి. పాటిల్
- ఈ దృశ్యం ఇతర అధికారులకు ఓ మౌనపాఠం

**కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13, ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో బుధువారం మధ్యాహ్నం ఓ సన్నివేశం అందరినీ ఆకట్టుకుంది. సాధారణంగా కలెక్టర్ పర్యటన అంటే అధికార హడావిడి, ప్రోటోకాల్ కట్టు బాట్లే గుర్తుకొస్తాయి. భద్రాద్రి జిల్లా కలెక్టర్ మాత్రం ఆ సంప్రదాయాన్ని చెరిపేశారు. సాధారణంగా పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీకి వచ్చే అధికారి అనగానే విద్యార్థులు కూడా కాస్త గుబులు పడతారు. కానీ ఈసారి వారు గమనించిన దృశ్యం మాత్రం వారిని ఆత్మీయత మధ్య ముంచెత్తింది, అందరిని ఆలోచింప చేసింది. తనిఖీకై వచ్చిన జిల్లా అత్యున్నత అధికారి నేలమీదే వారితో పాటు కూర్చొని, అదే ప్లేట్ లో అన్నం వేసుకుని భోజనం చేస్తూ..

మిగతా 2 లో...

# జ్యువెలరీ యజమానులు దుకాణాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలి

- ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులతో బుధవారం స్థానిక ఐయంఏ హాలులో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల జ్యువెలరీ షాపుల యజమానులు హాజరయ్యారు. ఈ సమావేశంలా పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వ్యాపారులకు పలు సూచనలు చేశారు. బంగారు నగల వ్యాపారులు వారి దుకాణాలు, పరిసర ప్రాంతాల్లో పకడ్బందీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు. దొంగతనాలకు పాల్పడిన నిందితుల వద్ద నుండి ఆభరణాలను కొనుగోలు చేయకూడదని, ఎవరైనా దొంగసొత్తును కొనుగోలు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు పోలీసు వారి సూచనలమేరకు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తమ దుకాణాల పరిసరాలలో అనుమానాస్పదంగా

మిగతా 2 లో...




- పిచ్చి మొక్కలు మధ్య అటవీశాఖ కార్యాలయం



# ఇది కార్యాలయమేనా...?

**గుండాల, ఆగస్టు 13 (ప్రజాజ్యోతి):** శుభ్రంగా ఉండాల్సిన ప్రభుత్వ కార్యాలయాలు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి గుండాల మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు చెత్తాచెదారంతో నిండి ఉంది నిత్యం కార్యాలయం లోకి ఫారెస్ట్ అధికారులు తిరుగుతున్నప్పటికీ కార్యాలయాన్ని కార్యాలయం ఉన్న ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సింది పోయి పిచ్చి మొక్కలు చెత్తచెదారంతో నిండి ఉంది నిత్యం

మిగతా 2 లో...

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- నశా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు




**పినపాక, ఆగష్టు 13(ప్రజాజ్యోతి):** మత్తు పదార్థాలకు , మాదక ద్రవ్యాలకు యువత బానిసలైపోతున్నారని, ముఖ్యంగా విద్యార్థుల్లో ఎక్కువ శాతం మందిలో ఈ వ్యసనం తీవ్రంగా ఉంటోందని ఈ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం పినపాక మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో స్థానిక ఎస్సై సురేష్ తో కలిసి అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చెడు వ్యసనాల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. దేశంలో

మిగతా 2 లో...

## మాదకద్రవ్యాల దురలవాటును అంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
లభిస్తున్న పరిస్థితుల్లో యువత, విద్యార్థులు వీటికి బానిసలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ దీనిని సామాజిక బాధ్యతగా తీసుకుని, సంబంధిత అధికారులకు సమాచారం అందించి, వినియోగాన్ని అరికట్టడంలో భాగస్వాములు కావాలని కోరారు. దేశ మానవ వనరులను నిర్వీర్యం చేస్తున్న ఈ మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎస్.డి.ఎం. సుభాని మాట్లాడుతూ, గతంలో యుద్ధాలు జరిగితే, ఇప్పుడు యువతను మత్తులోకి నెట్టే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటాన్ని దేశభక్తి కార్యక్రమంగా స్వీకరించాలని సూచించారు. కార్యక్రమంలో బొగ్గు మార్కెటింగ్ శాఖాధిపతి తాడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యువెలరీ యజమానులు దుకాణాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)
ఎవరైనా కనిపిస్తే తక్షణమే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తమ దుకాణాలలో పనిచేసే వ్యక్తుల గురించి, వారి ప్రవర్తన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వారిని పనిలో పెట్టుకోవాలని అన్నారు. దుకాణాల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వారి కదలికలపై కూడా సరైన అవగాహన కలిగి ఉండాలని, ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలను తమ దుకాణాలలో ఉంచవలసి వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. తమ వ్యాపార సముదాయాల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో గస్తీని పెంచుకోవాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా, పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఆధారంగా నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేకూర్చడం జరిగిందని అన్నారు. దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బంగారు నగల దుకాణాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్, ఇల్లందు డిఎస్పి చంద్ర భాను, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీసిఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, 3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది కార్యాలయమేనా...?





(మొదటి పేజీ తరువాయి...)
కార్యాలయం ముందు నుండి ప్రజలు అధికారులు తిరుగుతున్నప్పటికీ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్న ఆలోచన ఉండకపోవడం విచారకరం ప్రభుత్వ కార్యాలయాలను నెలకో రెండు నెలలకు ఒకసారి అన్న శుభ్రం చేయాలన్న ఆలోచన కూడా చేయకపోవడం విశేషం పేరులో అడవి ఉందని ఊరిలో ఉన్న కార్యాలయం చుట్టూ అడవి పెంచుతున్నారా అన్నట్లు ఉంది అడవి శాఖ పరిస్థితిఅడవుల్లో మొక్కలు పెంచే ఫారెస్ట్ అధికారులు ఆఫీస్ చుట్టూ చెత్తాచెదారం పిచ్చి మొక్కలు మొలుస్తున్న వాటిని తీసి ఉపయోగకరమైన మొక్కను పెట్టాలన్న నాటాలన్న ఆలోచన రాకపోవడం బాధాకరం

# పదవికి మించి మనిషితనం..

(మొదటి పేజీ తరువాయి...)
వారి మాటలు విని, నవ్వులు పంచుకోవడంతో ఆ చిన్నారి మనసులు, అక్కడి వాతావరణం అంత మమకారంతో నిండిపోయింది. తెల్లటి చొక్కా, సాదాసీదా ప్యాంటుతో కాళ్లు మడిచి కూర్చున్న కలెక్టర్, చుట్టూ చిన్నారులు. స్నేహితులతో ముచ్చటించినట్టు, విద్యార్థినిలతో మాట్లాడుతూ.. పెట్టిన పప్పు, అన్నం రుచి చూస్తూ "భోజనం బాగుందా?" అని సరదాగా అడిగిన ప్రశ్నకు పిల్లల ముఖాల్లో చిరునవ్వులు. ఆ క్షణంలో అక్కడ కలెక్టర్ అనే హోదా మరిచి, 'మనవాళ్లలో మనవాడు' అన్న అనుభూతి మాత్రమే మిగిలింది. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జిల్లాలోని బూర్గంపాడు మండలంలో ఉన్న తెలంగాణ గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాల, వసతి గృహములను ఆకస్మికంగా తనిఖీ



చేశారు. తనకి లో భాగంగా అక్కడ కలెక్టర్ జీతేష్ వి. పాటిల్ ప్రదర్శించిన తీరు అందరి మనసులను ఆలోచింపజేసింది. అధికారిక యంత్రాంగపు కట్టుబాట్లను ఆత్మ పరిశీలన చేసుకునేలా సూచించింది. హోదాను మరిచి నేల మీదే కూర్చోవడం, పిల్లలతో మమకారపు సంభాషణ, స్నేహ శైలిలో ముచ్చటిస్తూ భోజనం చేయడం లాంటి అరుదైన ఘట్టాలతో.. ప్రజలపై కలెక్టర్ కు ఉన్న ఆత్మీయత మరోసారి వెల్లువెరిసింది. అయితే జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఇలా ఈ ఒక్కసారే కాదు.. గతంలోనూ ఇదే పంథాతో సామాన్య, పేద ప్రజల ఆత్మీయత మమకారాన్ని గెలుచుకున్నారు. గతంలో వరద ప్రభావిత బస్తీల్లో గ్రామస్తులతో కలసి వంట చేసిన ఆహారం తిన్న సందర్భం, పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసిన సందర్భాలు, పంచాయతీ భవనంలో సాధారణ భోజనంలో పాల్గొన్న క్షణాలు.. ఇవన్నీ ఆయన పని శైలికి, కలిసి మెలిసి ఉండాలనే సంకేతానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. దీంతో పదవి గోడలు కట్టుకునే నాయకత్వానికి బదులు, ప్రజలతో మమేకమయ్యే పరిపాలనను ఆయన ఎంచుకున్నాట్టు స్పష్టమవుతోంది. ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే కేవలం నివేదికలు చదవడం కాదు, వారి మధ్య ఉండాలని ఆయన చాటిచెప్పారు. హాస్టల్ లో భోజనం పంచుకోవడం చిన్న సంఘటనగా కనిపించవచ్చు, కానీ అది ఒక పెద్ద సందేశం. అధికారపు పీఠం నుంచి నేలమీదికి దిగితేనే ప్రజల మనసు గెలుచుకోవచ్చు అన్న స్పష్టతకు బలమైన నిర్వచనం. ఈ చర్యతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ మరోసారి నిరూపించారు.. "పదవి గౌరవం ఇవ్వగలదు.. కానీ మనసు గెలుచుకోవడం మాత్రం మానవత్వమే చేస్తుంది." అని అయన చేతలలో చూపెట్టారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు




(మొదటి పేజీ తరువాయి...)
మాదక ద్రవ్య వినియోగదారుల సంఖ్య ఆరు కోట్లకు పైగా ఉందని వీరిలో ఎక్కువ మంది పది నుంచి పదిహేడు ఏళ్ల వయసు వారే అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి , ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్నారు. ఈ ఆలోచనతో నశా ముక్త భారత్ అభియాస్ కార్యక్రమం కేంద్ర సామాజిక , న్యాయ మంత్రిత్వశాఖ నేతృత్వంలో మొదలైందని సీఐ తెలిపారు. భారత దేశాన్ని మాదక ద్రవ్య రహిత సమాజంగా తీర్చి దిద్దాలనే నశాముక్త భారత్ అభియాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్ల చట్టాలతో కార్పొరేట్లకు చుట్టంగా మారిన కేంద్ర ప్రభుత్వం

- **రైతులకు ద్రోహం చేస్తున్న మోడీ**
- **రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి... గోకినేపల్లి ప్రభాకర్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఎస్ డి సలీం ఏఐటీయూసీ నాయకులు**



**అశ్వారావుపేట, ఆగస్టు 13, ప్రజాజ్యోతి:** కార్పొరేట్లకు చుట్టంగా మారిన కేంద్ర ప్రభుత్వం నల్ల చట్టాలతో రైతులకు ద్రోహం చేస్తుందని, రైతు వ్యతిరేక నాలుగు చట్టాలతో పాటు 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ గా మార్చి కార్మికుల శ్రమను దోచుకోవాలని చూస్తున్న చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ కే యం జాతీయ కార్మిక సంఘాల ఐక్య కార్యచరణ లో భాగంగా ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం ఏఐకేయూఎస్, తెలంగాణ రైతుసంఘం, టియుసిఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని వివేకానంద కూడలిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మలను రైతు సంఘల నాయకులు, రైతులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినేపల్లి ప్రభాకర్ ఏఐటీయూసీ నాయకులు ఎస్ డి సలీంలు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వరంగ పరిశ్రమలను కార్పొరేట్ సంస్థలకు ధారాతత్వం చేయడానికి కేంద్ర ప్రభుత్వం దారుణంగా వ్యవహరిస్తుందని, వారి ఆలోచనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనివ్వమన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని నిర్ణయాలకు వ్యతిరేకంగా రైతుల పక్షాన నిలిచి పోరాడుతామని ఎట్టి పరిస్థితుల్లోనూ నల్ల చట్టాలను రద్దు చేయాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, గన్నిన రామకృష్ణ, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ ఇరువైపులా గుంతలు పూడుస్తున్న వికలాంగులు



**ఇల్లందు,ఆగస్ట్ 13, ప్రజాజ్యోతి:** ఇల్లందు – మహబూబాబాద్ రోడ్డు రైల్వే ట్రాక్ కు ఇరువైపులా ఉన్న గుంతలు ప్రమాదకరంగా ఉండటంతో దీన్ని గమనించిన సాజన్ వికలాంగ సంఘ అధ్యక్షుడు ముజాహిద్ అలియాస్ ఆటో సాజన్ తోటి మిత్రబృందంతో కలిసి బుధవారం గుంటలను పుడ్చారు. పట్టణంలోని స్టేషన్ బస్తి, సిఎస్పి బస్తీ మహబూబాద్ ఇల్లందు ప్రధాన రహదారికి వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే ట్రాక్ ఇరువైపులా భారీ గుంతలు ఉండడంతో ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. పలు సందర్భాల్లో ఇటు మున్సిపల్ అధికారులు, అటు రైల్వే అధికారులకు గుంతలు పూడ్చాలని విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడంతో ఈ గుంతలను వికలాంగులు పూడ్చి ఆ మార్గం గుండా వెళ్లే ప్రజలతో పాటు ఇటు మున్సిపల్, ఆటో రైల్వే అధికారులకు కనువిప్పు కలిగించారని ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు చేయలేని పనులను చేతగాని వికలాంగులు చేసి చూపించారని అంటున్నారు. నిత్యం ఈ మార్గం వెంట వారితో పాటు వారి కుటుంబ సభ్యులు వెళ్తూ అనేక సందర్భాల్లో ప్రమాదాలకు గుర్తె గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికీ వారిలో కనువిప్పు కలగకపోవడంతో వికలాంగులే చేయి చేయి కలిపి గుంతలను పూడ్చి అందరికి ఆదర్శంగా నిలిచారు. ఈ పనిని చూసిన ప్రజలు వారిని ప్రశంసలంతో ముంచేత్తుతూ అభినందించారు.

# గురుకులాన్ని సందర్శించిన జి సి సి చైర్మన్





**భద్రాచలం టౌన్, ఆగష్టు 13(ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలో గిరిజన గురుకుల బాలికల (సిఓఈ) కళాశాలను బుధవారం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి సందర్శించారు.ఈ సందర్భంగా ముందుగా భోజనశాలకు వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, అనంతరం విద్యార్థినిలతో కలిసి అల్పాహారం తీసుకొని విద్యార్థులతో మాట్లాడారు. వంటశాలను, స్టాక్ రూములను పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సి ఓ ఈ విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భోజనంలో, విద్యాపరంగా వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, గతంలో కంటే మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో పని చేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభం తర్వాత చాలా ఆలస్యంగా పుస్తకాలు, దుస్తులు వచ్చేవని ఇప్పుడు పాఠశాల మొదటి రోజే అవన్నీ విద్యార్థులకు అందించడం చాలా సంతోషకరమన్నారు. గతంలో మెస్ చార్జీలకంటే సుమారు నలభై శాతం అదనంగా చెల్లించడం వలన పిల్లలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించేందుకు వీలు ఉంటుందని అందుకు కళాశాల ప్రిన్సిపల్, వార్డెన్ లు పూర్తిస్థాయిలో పిల్లలకు భోజనం అందించేందుకు తగు చొరవ తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున పిల్లల హాస్టల్ కిటికీలకు తప్పనిసరిగా మెస్ లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అవగాహనతో పనిచేయాలని, మందులన్నీ సక్రమంగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధిరోహించి, చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థినిలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వీటిలో కొంత మంది లెక్చరర్లు లేకపోవడం వలన సబ్జెక్టులు కోల్పోతున్నామని చెప్పారని దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సబ్జెక్టు అధ్యాపకులను నియమించేందుకు తగు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, భద్రాచలం డిపో మేనేజర్ జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం నరేష్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, కాటిబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో కారు హల్ చల్

- మైనర్ చేతిలో కార్ స్టీరింగ్
- అతివేగంతో అదుపుతప్పిన డ్రైవింగ్
- ముగ్గురికి తప్పిన ప్రమాదం



**ఇల్లెందు, ఆగస్ట్ 13, ప్రజాజ్యోతి :** ఇల్లందు పట్టణంలోని నెంబర్ 2 బస్తీలో బుధవారం ఓ మైనర్ డ్రైవింగ్ రాకున్నా కారు తోలుతూ హల్ ఛల్ చేశాడు. అతివేగంతో కారు అదుపుతప్పడంతో బస్తీలో ఎదురుగా వస్తున్న వాహనదారులు కారు పరిస్థితి గమనించి తప్పించుకున్నారు. ఇలా ముగ్గురు ద్విచక్ర వాహనదారులు పలువురు పాదచారులు భయాందోళనతో పరుగులు తీశారు. కారును ఆపాలని ప్రయత్నించిన సదరు మైనర్ డ్రైవింగ్ ఆపకుండా అదే వేగంతో దూసుకెళ్లడంతో చివరకు భజన మందిరం వద్ద మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. వెంటనే మైనర్ డ్రైవర్ కారు నుంచి దూకి పరారయ్యాడు. స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలతో భీతిలిపోయారు. విషయం తెలుసుకున్న కారు యజమాని సంఘటన స్థలానికి రావడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవింగ్ రాకుండా కారు ఏలా ఇస్తారని మా ప్రాణాలు పోతే పరిస్థితి ఏంటని నిలదీశారు. పోలీసులు డ్రైవింగ్ రాకుండా వాహనాలు నడిపే డ్రైవర్లు వారి తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం

- కార్మిక రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలకై నిరసన



**టేకులపల్లి,ఆగష్టు13,ప్రజాజ్యోతి :** సంయుక్తా కిసాన్ మోర్చా (ఎస్ కే యం) పిలుపుమేరకు టేకులపల్లి లో జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కల్తీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డి. ప్రసాద్ (ఐఎఫ్టియు), ఈసం నరసింహారావు (వ్యవసాయ కార్మిక సంఘం) ,అయితా శ్రీరాములు రైతు సంఘం నాయకులు కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ దారులకు ఊడిగం చేస్తుందని వారు ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం అమెరికా విధించిన 50 శాతం టారిపు విషయంలో నోరు మెదపకపోవడం బాధాకరమన్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా సామ్రాజ్యవాదం భారతదేశం పై కొనసాగిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా భారతదేశ పౌరులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. అమెరికా విధించిన 50 శాతం టారిపులకు నిరసనగా అమెరికా దిగుమతులను నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ వ్యతిరేక చట్టాలను విరమించుకోకపోతే కిట్ ఇండియా తరహాలో కార్మికులు, రైతులు ఉద్యమించాలని తెలిపారుఈ కార్యక్రమంలో ఎస్ కే యం నాయకులు కుంజా రమేష్ ,కడుదుల వీరన్న, బోడా మంచా, శంకర్ , ధరావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు



**ఇల్లందు, ఆగస్ట్ 13, ప్రజాజ్యోతి:** ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆడబిడ్డ, ఫైర్ బ్రాండ్, మాజీ మంత్రి, ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి జన్మదిన వేడుకలను బుధవారం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆధ్వర్యంలో భారీగా మహిళల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జెకె కాలనీ కార్మిక వాడలో జన్మదిన కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోచికొండ శ్రీదేవి మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో రేణుకా చౌదరి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఇల్లందు లేక్ పార్క్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అమ్మ అంటే నేనున్నానని అభయ హస్తం ఇచ్చి మహిళలను ముందుకు తీసుకొని పోవడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో రేణుకా చౌదరి మరెన్నో పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

## రాళ్లగూడెంలో వైద్య శిబిరం



**చర్ల, ఆగష్టు 13(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న రాళ్లగూడెం గ్రామంలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.ఈ హెల్త్ క్యాంప్ లో సాధారణ వ్యాధులకు మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం గృహ సందర్శనలు చేసి డ్రై డే కార్యక్రమాలు చెయ్యడం జరిగింది. డాక్టర్ దివ్య నయన మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలని నీళ్లు నిల్వలేకుండా చూసుకోవలని దోమ తెరలను వినియోగించుకోవలనిఎల్లపుడు పరిశుభ్రమైన నీటిని తీసుకోవాలని నిల్వ ఉన్న నీళ్లలో టేమోపాస్ ద్రావణాన్ని చల్లాలని ఆశా కార్యకర్తకు చెప్పడం జరి గింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య నయన మెడికెల్ ఆఫీసర్,బాబురావు హెచ్ ఈ ఓ,పార్వతి ఎమ్ హెల్ హెచ్ పి,ఆశా కార్యకర్త తదితరులు పాల్గోనడం జరిగింది.

## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారున్ని అభినందించిన భద్రాద్రి జిల్లా ఎస్పీ



**భద్రాచలం టౌన్, ఆగష్టు 13 (ప్రజాజ్యోతి) :** కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి 7 వరకు నిర్వహించిన జాతీ యస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలు గు బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో హార్ట్ బైపాస్ సర్జరీ సైతం లెక్కచేయకుండా ఆరు నెలల అనతి కాలములోనే జిల్లా, రాష్ట్ర స్థాయిలను అధిగ మించి, జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకా లను గెలుచుకొని చరిత్ర సృష్టించిన ఘనత భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకా రుడు డివి శంకర్ రావు అని తెలిపి పవర్ లిఫ్టింగ్ ఇండియా చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టిం చారని తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు జీవితాన్ని నిర్వచించలే వని , బలానికి వయసు అడ్డు కాదని, సంకల్పం అడ్డంకు లను మైలురాళ్లుగా మారుస్తుందని తెలిపారు. ఈ విజయం వృద్ధాప్యానికి పరిమితం కాకుండా కొత్త అవకాశాలుగా చూడాలని సందేశా న్ని అన్ని వయసుల వారికి అందిస్తుందని తెలిపారు.

## పూసుగుప్పలో ఆరోగ్య శిబిరం

**చర్ల, ఆగష్టు 13(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం కొయ్యూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హారిక మొబైల్ డాక్టర్ సచిన్ ఆధ్వర్యంలో పూసుగుప్ప గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించి వివిధ వ్యాధులకు వైద్యం అందించడం జరిగినది. ఈ ఆరోగ్య శిబిరంలో 35మంది ఆరోగ్య సేవలు పొందడం జరిగినది. అనంతరం గ్రామంలో జరుగుతున్న ఇమ్యునైజేషన్ సెషన్ పరిశీలించడం జరిగినది. ఈ సందర్భగా వర్షాలు అధికంగా ఉండే సూచనలు కనిపించడం వలన ఈనెల డెలివరీ అయ్యే గర్భిణీ స్త్రీలను వెంటనే రిఫర్ చేయాల్సిందిగా సిబ్బందికి సూచనలు అందించడం జరిగినది. గ్రామంలో ఉన్న మొబైల్ యూనిట్ ని సందర్శించి తగు సూచనలు చేశారు. గ్రామం లో ఉన్న పాఠశాలను సందర్శించి ఆరోగ్య పరీక్షలు చేసి వైద్యం అందించటం జరిగినది.విద్యార్థులకు సీజనల్ వ్యాధుల మీద అవగాహన కల్పించటం జరిగినది. గ్రామం లో జరుగుతున్న ర్యాపిడ్ ఫీవర్ సర్వే పరిశీలించటం జరిగినది.డీఎం అండ్ హెచ్ ఓ ఆదేశాలప్రకారం డాక్టర్ హారిక 108వాహనంలో ఎక్యూమెంట్స్ అన్ని సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించడం జరిగింది.హెల్త్ సూపర్వైజర్ రామ్ ప్రసాద్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ గీత, హెల్త్ అసిస్టెంట్ అనసూర్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## కార్పోరేట్ శక్తుల నుంచి దేశ సంపదను కాపాడుకోవాలి

- వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన




**బూర్గంపహాడ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి) :**కార్పోరేట్ శక్తుల నుంచి భారత దేశ సంపదను కాపాడుకోవాలని వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన బూర్గంపహాడ్లోని అంబేద్కర్ సెంటర్లో నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ, సీపీఎం ఎంఎల్ మాస్లైన్, కేవీపీఎస్ సంఘాలు పాల్గొని తమన నిరసన తెలిపాయి. సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న సంపద కార్పోరేట్ శక్తులకు విదేశీయులు, స్వదేశంలోని బడా పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని ఆరోపించారు. దేశసంపదను కాపాడుకోవడంతో పాటు కార్పోరేట్ శక్తులను దేశం నుంచి తరిమికొట్టాలని, విదేశీ వ్యవస్థ నశించాలని, అమెరికా పెత్తనం భారతదేశంపై లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. అమెరికా భారతదేశంలో అన్ని వస్తువులపై సుంకాన్ని విధించడం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దివాళా తీసుకుందన్నారు. మోడీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజాసంఘాలు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజాసంఘాల నాయకులు పాపినేని సరోజిని, ఎస్కో. అబిదా, రాయల వెంకటేశ్వర్లు, పద్మ, సతీష్, రాంబాబు, బసవయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ డిగ్రీలో చేరేందుకు 20 వరకు అవకాశం

**ఇల్లందు టౌన్, ఆగస్టు 13, ప్రజాజ్యోతి :**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ ఫస్ట్, సెకండ్, థర్డ్ ఇయర్ లలో ప్రవేశాల కొరకు ఈనెల 20వ తేదీ వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ బి. నాగేశ్వరరావులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. బిఏ, బీకాం, బిఎస్సి నందు చేరదలుచుకున్న విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్మీడియట్ జనరల్, ఒకేషనల్, ఐటిఐ, పాలిటెక్నిక్ పూర్తి చేసి ఉండాలన్నారు. గిరిజన విద్యార్థులకు ఫీజు రూ. 500, ట్రాన్స్ జెండర్లకు ఉచితంగా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దండు సారయ్య వరించిన 2 అవార్డులు

- పద్మ చక్ర, బంగారు నంది అవార్డులు
- 17న అవార్డులను అంద జేయనున్న నిర్వాహకులు



**ఇల్లందు, ఆగస్ట్ 13, ప్రజాజ్యోతి:**ప్రజలు ఇబ్బందులు, సమస్యల తో బాధ పడుతుంటే నేనున్నానని అండగా, ధైర్యంగా నిలబడడం, వారికి తనకు తోచిన సాయం చే యడం శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) నైజం. ఎవరు ఏ మి అనుకున్న తాను మాత్రం ప్రజ లకు సేవా చేయడం మాత్రం మరవకపోవడం శివశక్తి దండు సార య్య (సారిక చౌదరి) కే సాధ్యం. అంతేకాకుండా కరోనా సమయం లో కన్న వారు, తోబుట్టువులే కుటుంబ సభ్యులను పట్టించుకోని పరిస్థితులలో మీకు నేనున్నానని ఎంతో మందికి తనకు తోచిన ఆర్థికంగా, వస్తు రూపేనా సాయం చేసిన గుణం శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) సొంతం. శివశక్తి దండు సారయ్య (సారిక చౌదరి) సేవా గుణానికి 2 అవార్డులు వరిం చాయి. ఈనెల 17న ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో శివశక్తి దండు సారయ్య కు పద్మ చక్ర, బంగారు నంది అవార్డులను నిర్వాహకులు అందజేయనున్నారు. దింతో పట్టణ పురప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

# మాదక ద్రవ్యాలకు బానిసలైతే జీవితం అంధకారం






**ఇల్లందు, ఆగస్ట్ 23, ప్రజాజ్యోతి:** మాదక ద్రవ్యాలకు బానిసలైతే జీవితం అంధకారం అవుతుందని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ సూచించారు. బుధవారంమాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలు, బెట్టింగ్ లపై కలిగే దుష్పరిణామాలపై స్థానిక మైనార్టీ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సమాజంలో యువత చాలా ముఖ్యమని, యువత మంచి నడవడితో ఉంటే సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీని ఉపయోగించుకొని కొంత మంది సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి వారి ధనాన్ని కాజేస్తున్నారన్నారు. ప్రజల అత్యాశ, భయాందోళనను ఆసరా చేసుకొని ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్, ట్విట్టర్ల ద్వారా జరిగే మోసాల గురించి, ఓటిపి, ఎస్ఎంఎస్, డిజిటల్ అరెస్ట్, ప్రభుత్వ స్కీముల ద్వారా, వివిధ ఆన్లైన్ లింకుల వలన జరిగే నేరాల గురించి, ఫోన్లు చేసి లింకులు పంపించి క్లిక్ చేయమని మోసాలు, క్యూఆర్ కోడ్ మోసాల గురించి, కేవైసీ అప్డేట్ చేస్తామని మోసాల గురించి, జాబులు ఇప్పిస్తామని మోసం చేసేవారి గురించి విద్యార్థులకు అవగాహన ఉండాలని కోరారు. గంజాయి, మాదకద్రవ్యాల వాడకం వలన మెదడు, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఒక్కసారి డక్స్ సేవించడం మొదలుపెడితే వాటి నుండి బయటపడడం అంత సులువు కాదన్నారు. కొందరు డ్రగ్స్ కు బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి వాటికీ అలవాటు పడుతున్నారని తెలిపారు. ఒక్కసారి డ్రగ్స్ కేసులో పట్టుబడి పోలీసుల రికార్డులో పేరు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరని పేర్కొన్నారు. బెట్టింగ్ ల వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించి, బెట్టింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనమని, ఇది ఒకసారి అలవాటు పడితే విద్యలో మనసు నిలవదని, కుటుంబానికి భారం అవుతుందన్నారు. ఆర్థికంగా, మానసికంగా నష్టపోతారని విద్యార్థులకు ఉన్న సమయం అమూల్యమైనదని, దాన్ని సరైన దిశలో వినియోగించుకొని, చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్య, మైనార్టీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్ మహమ్మద్, పీడీ నాజీముద్దీన్, పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారులకు తక్షణమే మరమ్మతులు చేయించండి మహాప్రభో

- బీఆర్ఎస్, బీజేపీ ఆధ్వర్యంలో రహదారి వద్ద నేతల ధర్నా



**బూర్గంపహాడ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి):**బూర్గంపాడు మండల పరిధిలోని సారపాకలో సారపాక–ఇరవెండి రహదారితో పాటు మసీద్ రోడ్, తాళ్లగొమ్మూరు కోయగూడెం మధ్య రహదారులు గుంతల మయంగా మారి ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని... ఈ గుంతల రహదారిని బాగు చేయించండి మహాప్రభో అంటూ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు బుధవారం గుంతల రహదారి వద్ద ధర్నాకు దిగారు. సారపాక–ఇరవెండి రహదారి సారపాక పట్టణంలో ఎక్కడ చూసినా గుంతలు పడి వర్షపు నీళ్లు నిలిచి తటాకాలను తలపిస్తున్నాయని, సంబంధిత అధికారులు ఈ రహదారికి మరమ్మతులు చేయకుండా తాత్సారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కాలంలో అధికార పార్టీకి చెందిన నాయకులు గుంతలు పడిన బీటీ రోడ్డుకు మట్టితో నింపి వదిలేశారని, వర్షాకాలంలో ఈ రహదారి ఎక్కడ చూసినా గుంతలు పడి వాహనదారులు, ప్రజలు ప్రయాణించే పరిస్థితి లేకుండా పోయిందని ఆరోపించారు. చెంతనే ఐటీసీ కర్మాగారం ఉన్నా సారపాక దత్తత గ్రామాన్ని కాదని సీఎస్ఆర్ నిధులను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని, ప్రజాసమస్యలు ఎక్కడివక్కడే తిష్ట వేశాయని, ఈ సమస్యపై ఎమ్మెల్యే సైతం స్పందించడంలేదని ఆరోపించారు. సారపాక–ఇరవెండి రహదారి మాత్రమే కాకుండా సారపాక మసీద్డో సైతం పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనాలు కూడా వెళ్లలేని స్థితిలో రహదారి దారుణంగా మారిందని, కొన్ని సంవత్సరాల క్రితం ఈ రహదారి గుండా తాళ్లగొమ్మూరును కలుపుతూ ఇరవెండి రహదారికి ఈ దారి అనుసంధానంగా ఉందని ఈ రోడ్కు కూడా తక్షణమే మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. రోడ్డు సమస్య పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బెజ్జంకి కనకాచారి, చట్టు ఆంజనేయులు సూదిపాక ఈశ్వర్, దాసరి మోహనరావు, యువజన నాయకులు చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మి చైతన్యరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు చుక్కపల్లి బాలాజీ, కేసగాని శ్రీనివాస్ గౌడ్, దుప్పటి సురేష్, కారం సాయికిరణ్, కోడెబోయిన రవిపటేల్, రావులపల్లి సాయి, ఆంగోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురం పాఠశాలను సందర్శించిన ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ బృందం



**బూర్గంపహాడ్, ఆగస్టు 13 (ప్రజా జ్యోతి ):**మండల పరిధిలోని అంజనాపురం ఎంపీపీఎస్ పాఠశాలను ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ బృందం బుధవారం సందర్శించింది. ఈ బృందంలోని ఏఎక్స్ టీం బాధ్యులు ఆనందిని, అఫ్రోజ్సింగ్లు పాఠశాలలో ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్సీ ప్రోగ్రాం విద్యార్థులకు ఏ స్థాయిలో ఎంత వరకు సహాయపడుతుందో పాఠశాలలో చదువుతున్న పిల్లలను సబ్జెక్టుల వారీగా అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి.కిషన్రావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**ఇల్లందు, ఆగస్ట్ 13, ప్రజాజ్యోతి:**ఐఎన్టియుసీ సెక్రెటరీ జనరల్, కానీ రాష్ట్ర కనీస వేతనాల సలహా కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ 73వ జన్మదిన వేడుకలను బుధవారం జెకె కాలనీలోని సివిల్ డిపార్ట్ మెంట్ లో ఐఎన్టియుసీ యూనియన్ అనుబంధ సంస్థ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ ఇల్లందు ఏరియా ఇంచార్జ్ గోచికొండ సత్యనారాయణ, ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల సమస్యలను వారి సమస్యలుగా భావించే మహా నేత జనక్ ప్రసాద్ అన్నారు. కార్మికుల హక్కుల కోసమే కాకుండా కార్మికులకు రావాల్సిన హక్కుల కోసం పోరాడే నేత అని, నిరంతరం కార్మికులు, ప్రజల మధ్య ఉండే నాయకుడు అని పేర్కొన్నారు. జనక్ ప్రసాద్ రానున్న రోజుల్లో అత్యున్నత పదవులు చేపట్టాలని, ఎమ్మెల్యే అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసీ నాయకులు పెరుగు వెంకటేశ్వర్లు, సాంబ, చారి, విజయ్, మహిళా కార్మికులు పాల్గొన్నారు.



# డ్రైవింగ్ శిక్షణతో ఉద్యోగవకాశాలు

- శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో రాహుల్



**భద్రాచలం, ఆగస్టు 13(ప్రజాజ్యోతి)** యువత డ్రైవింగ్ శిక్షణ పొందితే ఉద్యోగవకాశాలు పెంపొందించుకోవచ్చని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. బుధవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వైటీసీలో డ్రైవింగ్ శిక్షణ తీసుకుంటున్న యువకుల శిక్షణా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ యువత డ్రంక్ అండ్ డ్రైవ్కు దూరంగా ఉండి డ్రైవింగ్ శిక్షకులు నేర్పించే మెళకువలు శ్రద్ధతో నేర్చుకుంటే శిక్షణ అనంతరం లైసెన్స్ పొంది జీవనం పెంపొందించుకోవచ్చన్నారు. వరుణ్ మోటార్, మారుతి సుజికి డ్రైవింగ్ స్కూల్ సౌజన్యంతో వైటీసీలో డ్రైవింగ్ శిక్షణ తీసుకునే యువకులు ప్రయివేటు సంస్థల్లోనైనా ఉద్యోగాలు సాధించుకోవచ్చని తద్వారా జీవనోపాధి పెంపొందించుకోవచ్చన్నారు. డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను యువత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జేడీఎం హరికృష్ణ, మారుతి సుజికి డ్రైవింగ్ స్కూల్ శిక్షకురాలు మల్లేశ్వరి, సిబ్బంది సమ్మయ్య, వినీత పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి




**చర్ల, ఆగష్టు 13(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో బుధవారం సిపిఐ కార్యాలయంలో నుప పోతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు భద్రాచలం నియోజకవర్గ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భగా మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 4.వ. రాష్ట్ర మహాసభలు. ఈనెల 19.నుండి.22.వ.తారీఖు వరకు మేడ్చ ల్ మల్కాజ్గిరి జిల్లాలో నిర్వహిస్తున్న100. సంవత్సరాల సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన సి పీ ఐ 4వ మహాసభను జయప్రదం చేయాలని పిలుపుఇచ్చారు . సమ సమాజ స్థాపన లక్ష్యంగా ప్రజా అభివృద్ధి ధ్యేయంగా సిపిఐ పోరాటాల నిర్వహిస్తున్న దని దున్నే వాడికి భూమి కావాలని ఆవిర్భవించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని అన్నారు. దేశంలో సిపిఐ వందేళ్ళ ప్రస్థానం తో ముందుకు సాగుతుందని కార్మికులు కర్షకులు అణగారిన వర్గాల ప్రజలతో మరింత మమే కం అవ్వడానికి ఈ నాలుగో మహాసభలు దోహద పడతాయని రాష్ట్రంలో అధి కారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో స్నేహ ధర్మాన్ని పాటిస్తూనే అవసరమైన కార్మికుల కర్షకుల శ్రామికుల సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల,తాతాజీ,మండల సహాయ కార్యదర్శి, చల్లా లక్ష్మీనారా యణ, కోటి ముత్యాలరావు,కార్యవర్గ సభ్యులు ఉప్పులూరి నాగరాజు, కోడి రెక్కల రాజారావు,ఆంద్రు వామన రావు, తోట శ్రీనివాసరావు, పాలంచ రామారావు, పాలెం సత్యనారాయణ.నుప తిరుపతిరావు, పాల్గొన్నారు.

## చర్లలో ఆర్టీసీ పెట్రోల్ బంక్ ప్రారంభం

- ఆర్టీసీ పెట్రోల్ బంకును ప్రారంభించిన భద్రాచలం ఆర్టీసీ డిఎం తిరుపతి



**చర్ల, ఆగష్టు 13(ప్రజా జ్యోతి ):** చర్ల మండలకేంద్రంలో మండల వాసులు ఎంతగానో ఎదురు చూస్తున్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ హెచ్ పీ పెట్రోల్ బంక్ ప్రారంభం బుధవారం సాయంత్రం జరిగింది .ఈ ఆర్టీసీ పెట్రోల్ బంక్ను భద్రాచలం ఆర్టిసి డిపో మేనేజర్ తిరుపతి ప్రారంభించారు. బంకు ప్రారంభమైనందుకు అక్కడికి వచ్చిన ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.భద్రాచలం ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి మాట్లాడు తూ చర్ల మండల వాసుల అవసరాల నిమిత్తం మండల కేంద్రంలో ఆర్టీసీ హెచ్ పీ పెట్రోల్ బంక్ ని ఏర్పాటు చేశామని ఈ బంకును చర్ల మండలంలో ఉన్న ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆర్టీసీ యొక్క అభివృద్ధికి దోహదపడాల ని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం తిరుపతి మాట్లాడుతూ త్వరలోనే దూర ప్రాంతాలైన రాజమండ్రి, కాకినాడ, విజయవాడ ,గుంటూరు, హైదరాబాద్ లకు చర్ల మండలం నుంచి బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచ లం ఆర్టిసి డిపో డిఎం తిరుపతి, ఆర్టీసీ బంక్ డీలర్ మోతిలాల్, భద్రాచలం ఆర్టిసి ఎస్ ఎం వెంకన్న ,చర్ల విద్యుత్ ఏ ఈ వెంకటేశ్వర్లు విద్యుత్ సిబ్బంది , ఆర్టీసీ కి సంబంధించిన అధికారులు ,బంక్ సిబ్బంది ,ప్రజలు ,పాత్రికేయులు పాల్గొనడం జరిగింది.

## అన్నదానానికి భక్తుల వితరణ

**భద్రాచలం టౌన్,ఆగస్టు 13(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో భక్తులకు నిత్యాన్నదానానికి భక్తులు వితరణ అందించారు. ఖమ్మం ఖానాపురం హవేలికి చెందిన కొండపల్లి వెంకటేశ్వరరావు, రాధ దంపతులు రూ.1,00100లు వితరణ చేశారు. అదేవిధంగా ఖమ్మానికి చెందిన మరో భక్తుడు శ్రీరంగం వకులభాష్యం స్వామివారి అన్నదానానికి రూ.లక్ష వితరణ చేశారు. తొలుత భక్తులు ఆలయంలో స్వామివారికి పూజలు నిర్వహించగా అర్చకులు వారికి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు బంగారు ఆభరణాలు సమర్పణ



**భద్రాచలం టౌన్,ఆగస్టు 13(ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.6లక్షల విలువైన బంగారు ఆభరణాలను బుధవారం సమర్పించారు. హైదరాబాద్ మూసాపేటకు చెందిన డాక్టర్ ఏపి. కామేశ్వరరావు, అవసరాల విజయలక్ష్మి దంపతులు స్వామివారికి బంగారు ఆభరణాలను తయారుచేయించగా వాటిని ఆలయ ఈవో రమాదేవికి సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా అర్చకులు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత



**ఇల్లందు, ఆగస్ట్ 13, ప్రజాజ్యోతి:** నేటి ఆధునిక సమాజంలో మహమ్మారిలా పెరిగిపోతున్న మాదకద్రవ్యాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య అన్నారు. బుధవారం ఇల్లందు ఏరియా జియం కార్యాలయం, గనులు, విభాగాలలో మాదకద్రవ్యాలను నిరోధించాలని ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు. జియం మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగులు, పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతూ కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నా రు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి అన్ని ఏరియాలలో ప్రతిజ్ఞ చేస్తున్నామని, మాదకద్రవ్యాల గురించి ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు, పై అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓటూ జియం రామస్వామి, ఏజియం (ఐఈడి) గిరిధర్ రావు, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, ఏరియా రక్షణ అధికారి జాకీర్ హుస్సేన్, డిజియం (సివిల్) రవికుమార్, సర్వే అధికారి రామ్మూర్తి, ఎస్టేట్ అధికారి శివ, క్వాలిటీ అధికారి రాందాస్ , డివైపియం శ్యాం ప్రసాద్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 9 మొబైల్ ఫోన్లు రికవరీ

- బాధితులకు వన్ టౌన్ సిఐ కరుణాకర్ అందజేత



**కొత్తగూడెం, ఆగస్టు 13, ప్రజాజ్యోతి :** గత రెండు నెలల్లో పోగొట్టుకున్న తొమ్మిది మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో తిరిగి రికవరీ చేసి బాధితులకు అందజేశారు. కొత్తగూడెం వన్టౌన్ సిఐ కరుణాకర్ బుధవారం పోలీస్ స్టేషన్లో మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, సీఈఐఆర్ పోర్టల్లో ఆన్లైన్ ద్వారా ఖచ్చితమైన వివరాలు నమోదు చేస్తే, పోలీసులు ఫోన్లను గుర్తించి తిరిగి అందించగలరని తెలిపారు. మొబైల్ దొంగిలించబడినా లేదా పోగొట్టుకున్నా వెంటనే పోర్టల్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా, పోగొట్టుకున్న ఫోన్ను ఎవరో వినియోగించడానికి ప్రయత్నించినప్పుడే గుర్తించడం సాధ్యమవుతుందని ఆయన వివరించారు.

## వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో చిన్నారులకు చేయూత

**భద్రాచలం, ఆగస్టు 13(ప్రజాజ్యోతి ):** వనవాసీ కల్యాణ పరిషత్ ఆధ్వర్యంలో గత మూడేళ్ల నుంచి భద్రాచలంలోని శిశుమందిర్లో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు సంస్థ బాధ్యులు బుధవారం రూ.17వేలు ఏడాది చదువు నిమిత్తం వితరణ చేశారు. చర్ల మండలంలో చెలిమెల గ్రామానికి చెందిన సోయం భవ్యశ్రీ, భానుశ్రీలది నిరుపేద కుటుంబం కావడంతో తండ్రి లేకపోవడంతో ఆర్థిక పరిస్థితిని గమనించి వనవాసీ కల్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణను ఆశ్రయించగా హైదరాబాద్కు చెందిన పెద్దాడ హితనంద్ ద్వారా తుమ్మలపల్లి స్ఫూర్తి చదువు నిమిత్తం ఈ సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్య గీతామాత, సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, సరస్వతి శిశుమందిర్ ప్రధాన ఉపాధ్యాయురాలు గీత, సూర్యనారాయణ, సింధు మాతాజీ, దుర్గభవానీ, సత్యనారాయణ, కడాలి నాగరాజు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం టౌన్ ఆగస్టు 13 (ప్రజాజ్యోతి ):** భద్రాచలంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో సీతారాముల నిత్యకల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నిత్యకల్యాణంలో పాల్గొన్న జంటలకు స్వామివారి ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం బోడులో పర్యటన



**టేకులపల్లి,ఆగష్టు 13,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల బోడులో కృషి విజ్ఞాన కేంద్రం,కొత్తగూడెం శాస్త్రవేత్తల బృందం సేద్య విభాగపు శాస్త్రవేత్త డాక్టర్ టి. భరత్, విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. హేమ శరత్ చంద్ర, ఉద్యాన శాస్త్రవేత్త బి శివ , టేకులపల్లి మండలం, బోడు గ్రామంలోని వరి, పత్తి, మొక్కజొన్న పంటల లో క్షేత్ర పరిశీలన చేయడం జరిగింది. ఈ అధిక వర్షాల వలన పత్తి పంటలో నీరు నిలువకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. అధిక తేమ ఉండ టం వల్ల పత్తి పంటలో వేరు కుళ్ళు, మెగ్నిషియం దాతులోపం వచ్చే అవకాశం ఉందని వారు రైతులకు వివరించారు .పత్తి పంటలో వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 3 గ్రాములు లీటర్ నీటికి లేదా కార్బెండజమ్ 1 గ్రాము లీటర్ నిటి లో కలుపుకొని (పత్తి మొక్కలు గుంపులు గుంపులుగా చనిపోయిన ప్రదే శాలలో ఆ ద్రావణాన్ని మొక్కల మొదళ్ళలలో పోయాలి. అదే విధంగా అధిక తేమ ఉన్న పరిస్థితులలో మొక్క పోషకాలను తీసుకోలేదు కాబట్టి 19-19-19 లేదా 13-0-45 (కే) 10 గ్రాముల, 1 లీటర్ నీటిలో కాలపుకొని పైపాటు గా పిచికారి చేసుకుంటే పత్తి పంటను అధిక తేమ పరిస్థితులనుండి కాపాడు కోవచ్చునని రైతులకు వారు సూచించారు.అదే విధంగా నేరుగా వెదజల్లే పద్ధతి లో విత్తిన వరి క్షేత్రాన్ని పరిశీలించిన తరువాత కలుపు ఎక్కువ ఉండటం వల్ల, కలుపు నివారణకు సైలోపాప్ బ్యూటైల్ పెనాక్సులమ్ అనే కలుపు మందును 1 లీటర్ ను, 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేయాల్సిందిగా రైతుల కు సూచించారు.ఈ కార్యక్రమంలో బోడు వ్యవసాయం విస్తరణ అధికారి పి. రమేష్ , రైతులు భూక్య సైదులునాయక్, బి .నరేందర్, సక్రు పాల్గొన్నారు.

## కేఓసి ఉపరితల గని ఏరియాలో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ సమావేశం నిర్వహణ



**టేకులపల్లి,ఆగష్టు13,ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా కెఓసి(కోయగూడెం) ఉపరితల గని లో మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ అనే కార్యక్రమాన్ని నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య హాజరై,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలోని ఉద్యోగు లందరికీ సింగరేణి సంస్థ ఉత్పత్తి,ఉత్పాదకత సింగరేణిలో వాడుకలో ఉన్న మిషనరీ పనితీరు ఉత్పత్తి వ్యయం ఇల్లందు ఏరియా లో కంపెనీ భవిష్యత్తు ప్రణాళికలు కార్మికులకు సంస్థ అందించిన సంక్షేమ కార్యక్రమాలు వచ్చే ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కార్యచరణ ప్రణాళిక రూపొందించడం పై మల్టీ డిపార్ట్మెంటల్ టీమ్స్ తెలిపారు. యంత్రాల పని గంటలు పెంచాలని,సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాని వమ్ము చేయకుండా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి అందించాలని, గనిలో ఎటువంటి ప్రమాదాలు లేకుండా సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని వారు తెలిపారు. తదుపరి ఉద్యోగుల నుండి ఈ కార్యక్రమానికి సంభందించిన సలహాలు సూచనలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జి.యం. రామస్వామి, కె.ఓ.సీ పి. ఓ. గోవింద రావు, ఏరియా ఇంజనీర్ ఆర్వీ నర సింహరాజు, ఏజియం ఐ ఈ డి గిరిధర్ రావు, డీజియం పర్సనల్ అజీర తుకా రాం, సీనియర్ అకౌంట్ మురళి, గని మేనేజర్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్,అధికారుల సంఘం నుండి బి నాగేశ్వర్ రావు, గుర్తింపు సంఘం నుండి కే. వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్యసంఘం నుండి రామకృష్ణ, సంక్షేమ అధికారులు ఇతర అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# టీపిటీప అధ్యక్షుడిగా రెంటాల నాగభూషణం నియామకం

**పాల్వంచ(రూరల్),ఆగష్టు 13,ప్రజా జ్యోతి:** స్థానిక పాల్వంచలోని డాక్టర్స్ వీధిలోగల ఆదర్శ ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ రెంటాల. నాగభూషణంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ.పి.టీ.ఏ తెలంగాణ ప్రైవేట్ టీచర్స్. అసోసియేషన్ )అదృక్షునిగా నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామాల కాంతారావు నియాముక పత్రాన్ని అంద జేశారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామాల కాంతారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సాగర్, మధిర డివిజన్ అభ్యర్టులు కోట వెంకట్, ఉపాద్యాయు ని,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.





**మాదక ద్రవ్యల నిరోధక ప్రతిజ్ఞ:** ప్రభుత్వ ఆదేశాను సారంగా ప్రతిరోజు ప్రతి పాఠశాలలో మాదక ద్రవ్యం(డ్రగ్స్) నిషేదం గురించి విద్యార్థులను చైతన్య కలిగిచడం.పాఠశాల ప్రార్థనా సమయంలో ప్రతిజ్ఞను పిల్లలచే చేయించడం జరిగింది.ప్రతిజ్ఞను ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయులు రెంటాల నాగభూషణం మాట్లాడుతూ,మాదక(ద్రవ్యం) వాడకం వలన సమాజం అధోగతి పాలవుతుందని,భావి భారతే పౌరులయిన విద్యార్థులు,యువత ఇటువంటి మారుక (ద్రవ్యాలను సేవించడం వలన ఎన్నో ఆరోగ్య సమస్యలు వచ్చి,భయంకరమైని వ్యరథులకు గురి వుతారని పిల్లలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రభుత్వ యొక్క సంచనలను పాటించాలని.ఇది చాలా సమాజానికి శుభపరిణామం అని, ఇది సమాజానికి ఎంతో మేలు చెప్తుందని మక్షాన్ని వ్యక్త పరిచారు.ఈ కార్యక్రములో పాఠనాల పృధానపాధ్యాయులు నాగభూషణం,ఏ వో మోఖిరావు,అకౌంటెంట్ నిఖిల, హిస్కుల్ ఇంఛాన్స సాజన్య,పాఠనాల ఉఛ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జనక్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు



**కొత్తగూడెం (సింగరేణి), ఆగస్టు 13, ప్రజాజ్యోతి :** ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ 73వ పుట్టినరోజు వేడుకలు కొత్తగూడెం ఏరియాలో ఘనంగా జరిగాయి. ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో సత్తుపల్లి, జేవీఆర్ ఓసీపీ, కిష్టారం ఓసీపీ, మైన్స్, ఓ పెన్ కాస్ట్, విభాగాల వద్ద కేక్ కటింగ్, చెట్లు నాటడం, ఆలయాల్లో అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. హెడ్ఆఫీస్ ఎదుట జ్యోతి వృద్ధాశ్రమ, అనా ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, జనక్ ప్రసాద్ సింగరేణి ఉద్యోగుల హక్కుల సాధనలో పోరాటం చేసిన తీరు ప్రస్తావించారు. రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమం లో ఐఎన్టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజు, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితంబర్రావు, చిన్ని, నాయకులు ఎస్కే గౌస్, గుడివాడ సీతారామరాజు, జీదుల రాజేశ్వరరావు, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎం.డి. సత్తార్ పాష, సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, ఎం.కొమురయ్య, జానీపాష, జల్లి కిరణ్, సురేందర్, రాజశేఖర్, ఘనశ్యామ్, భరత్, భాను కమల్, కొప్పుల కుమార్, మోహన్,రహీం,ప్రసాద్,వేణుగోపాల్,సవిర్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు నడుం బిగించాలి - ఎస్సై

**టేకులపల్లి,ఆగష్టు13, ప్రజాజ్యోతి:** మాదక ద్రవ్యాల నిర్మూలన నేటి తరం విద్యా ర్థుల చేతుల్లోనే ఉందని, అందుకు విద్యార్థులంతా నడుం బిగించాలని టేకులపల్లి ఎస్సైఅలకుంట రాజేందర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల బాయ్స్ హాస్టల్ లో విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి,డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందిం చాలన్నారు. విద్యార్థుల దృష్టిఅంతా జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడుచే స్తుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన, గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా పోలీసుశాఖ కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగానే విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామన్నారు.మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు యాంటీ డ్రగ్స్ కమిటీల్లో సభ్యులుగా చేరి యాంటి డ్రగ్స్ సోల్జర్లుగా సహకరించాలన్నారు.వి ద్యార్థులు ఎక్కువ సమయం స్కూళ్లు,హా స్టళ్లలోనే ఉంటారని, ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. ఎక్కడైనా గంజాయి,ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు,తా గుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



## భారి వర్షాల దృష్ట్యా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అశ్వారావుపేట శాసనసభ్యులు జారే



**దమ్మపేట, ఆగష్టు 13 (ప్రజాజ్యోతి):** రాబోయే 48 గంటల్లో భారీ వర్షాల దృష్ట్యా దమ్మపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాసనసభ్యు లు జారే ఆదినారాయణ సూచించా రు. పోలీసు మరియు రెవిన్యూ యంత్రాగం ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఇరిగేషన్ అధికారులు అశ్వరావుపేట నియోజ కవర్గంలో అన్ని చెరువులను పర్యవేక్షించాలని, ఆర్ & బి, పంచాయతీరాజ్ అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశించారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని ఈ సందర్భముగా తెలియజేశారు.

## లాభాల ప్రకటన కోసం సింగరేణి కార్మికుల ఎదురుచూపు

- మౌనం వహిస్తున్న యాజమాన్యం
- నోరు మెదపని గుర్తింపు సంఘం : సిఐటియు



**కొత్తగూడెం సింగరేణి), ఆగస్టు 13, ప్రజాజ్యోతి :** 2024–25 ఆర్థిక సంవత్సరం లాభాలను ప్రకటించకపోవడంతో సింగరేణి కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని సి.కా.ఎం. యూనియన్–సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ విమర్శించారు. కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్ ఏజీఎం రామకృష్ణకు, సిఐటియు ఆధ్వర్యంలో సంతకాలు సేకరించిన విన తిపత్రాన్ని విజయగిరి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, హరిత సమర్పించారు. కంప్యూటర్ యుగంలో లెక్కలు ప్రకటించడంలో యాజమాన్యం జాప్యం అర్థంలేదని ఆయన ప్రశ్నించారు. కార్మికులు చెమట చుక్కలతో తెచ్చిన లాభాలపై 35 శాతం వాటా అందాలని, వాస్తవ లాభాలను వెంటనే ప్రక టించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ యాజ మాన్యంపై ఒత్తిడి చేయడం లేదని ఆరోపించారు. ఈ ఆగస్టు నెల పిల్లలకు పాఠశాల, కళాశాల ఫీజులు, పెళ్లిళ్లు వంటి ఖర్చుల కాలమని, ఇలాంటి సమయంలో లాభాల వాటా చెల్లిస్తే కార్మిక కుటుంబాలకు ఉపశమనం కలు గుతుందని తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా సిఐటియు సంతకాల సేకరణలో భారీ ఎత్తున కార్మికులు పాల్గొంటున్నారని వెల్లడించారు.